
సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం । 1 । ఏప్రిల్ । 2024



సోమశిలలో 9.845 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో ఆదివారం సాయంత్రానికి 9.845 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వివిధ కాలువలకు 1,220 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు) -	రూ.70,300
22 క్యారెట్లు ఆర్నమెంట్ (గ్రా) -	రూ.6,313
3 శాతం జీఎస్టీతో.. -	రూ.6,502
నవర (8 గ్రా) -	రూ.52,016

గరిష్టం/కనిష్టం
39.5 /25.0

వాతావరణం

ఆదివారం గాలిలో తేమ 61 శాతం ఉంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సోమవారం ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.



టీడీపీ దురాయి దురాగతం

ఓట్లను దురాయికి వేలం వేసిన టీడీపీ నేతలు

- రూ.80 లక్షలకు ఒప్పందం
- టీడీపీకి ఓటు వేయకుంటే భారీ జరిమానా, గ్రామ బహిష్కరణ
- పచ్చపార్టీ దుస్సాహసం
- అంతర్గతంగా వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు



మత్స్యకార గ్రామాల్లో కలహాలు రేపేందుకు టీడీపీ కుట్రలు చేస్తోంది. ఎన్నికల సమయంలో 'దురాయి' అనే దురాచారాన్ని అడ్డంపెట్టుకుని గ్రామాల్లో అలజడులు సృష్టించేందుకు కుట్రలు చేస్తోంది. మత్స్యకార గ్రామాల్లో ఓట్లను టీడీపీకి ఏకపక్షంగా వేయించుకునేందుకు తెరతీసింది. ఇందుకూరుపేట మండలం కృష్ణాపురంలో ప్రజలతో సంప్రదించకుండా కేవలం గ్రామానికి చెందిన కాపులతో మాట్లాడి 'దురాయి' విధించడాన్ని గ్రామస్తులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

కోవూరు: ఓట్ల కోసం టీడీపీ బరి తెగించింది. మత్స్యకార గ్రామాల్లో 'దురాయి' కట్టుబాటుతో గంపగుత్తగా ఓట్లు వేయించుకునే కుట్రకు తెరతీసింది. ఓటర్ల స్వేచ్ఛాయుత హక్కును కాలరాస్తూ ఎన్నికల కమిషన్ ఆంక్షలు ధిక్కరించే దుస్సాహసానికి తెగబడింది. 'దురాయి' పేరుతో రాజకీయ కక్షలకు నిప్పు రాజేస్తోంది. ఇందుకూరుపేట మండలం మైపాడు పంచాయతీ కృష్ణాపురం మత్స్యకార గ్రామంలో ఊరి పెద్దలుగా కాపులు ఉంటారు. వీరిని ప్రలోభపెట్టి ఓట్లను రూ.80 లక్షలకు కొనుగోలు చేయడం మత్స్యకార గ్రామాల్లో అలజడి సృష్టిస్తోంది.

'దురాయి' అంటే ?

మత్స్యకార గ్రామాల్లో వివాదాలు, ఘర్షణలు, తప్పులు జరగకుండా, 'ఎవరైనా తప్పు చేస్తే.. ఆ తప్పును సరిదిద్దేందుకు' నిర్దేశించుకున్న అసాంఘిక కట్టుబాటు 'దురాయి'. విద్యకు, విజ్ఞానానికి, సామాజిక చైతన్యానికి దూరంగా ఉన్న రోజుల్లో ఆ పల్లెల్లో 'దురాయి' ఆచారంగా సాగింది. ఈ దురాచారాన్ని అడ్డంపెట్టుకుని చంద్రబాబు టీడీపీని కబ్జా చేసినప్పటి నుంచి మత్స్యకార గ్రామాల్లో ఓట్లను ఏకపక్షంగా వేయించుకునే కుట్రలు చేశారు. మత్స్యకార గ్రామాల్లో యువత రెండు తరాలుగా చదువుకుంటూ విద్యావంతులుగా మారారు. దీంతో వారిలో చైతన్యం వెల్లివిరిసింది. దురాయిని క్రమక్రమంగా పక్కన పెట్టేశారు. ఓట్ల విషయంలో ఎవరి ఇష్టప్రకారం వారు వేసుకుంటున్నారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ తన స్వార్థానికి 'దురాయి'ని మళ్లీ వాడుకునేందుకు బయటకు తెచ్చింది. ఈ విధానాన్ని ఆ గ్రామంలో కొందుకు అంతర్గతంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ దురాయితో మళ్లీ గ్రామంలో వర్గ రాజకీయాలు చెలరేగే ప్రమాదం ఉందని ఆ మత్స్యకార గ్రామంతోపాటు మిగతా గ్రామాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

తాజాగా ఏం జరిగిందంటే..

ఇందుకూరుపేట మండలం మైపాడు పంచాయతీ కృష్ణాపురంలో శనివారం కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ ప్రభుత్వ హయాంలో ఆ గ్రామానికి చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రజలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని గ్రామస్తులను కోరారు. గ్రామస్తులందరూ ఎమ్మెల్యేకు తమ సంఘీభావం తెలిపారు. అయితే రాత్రికి రాత్రే టీడీపీ ఇందుకూరుపేట మండల కన్వీనర్ వీరేంద్రనాయుడు, వైఎస్సార్‌సీపీ నుంచి వెళ్లిన దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ఆ గ్రామ కాపులతో రహస్య ఒప్పందం చేసుకుని ఓట్లు కొల్లగొట్టేందుకు 'దురాయి'కి ఒప్పించారు. దురాయి ప్రకారం ఎవరైనా తమ ఓటును టీడీపీకి వేయకపోయినా.. అసలు ఓటుకు రాకపోయినా రూ.లక్షల్లో జరిమానా, గ్రామ బహిష్కరణ విధించాలని నిర్ణయించినట్లు తెలిసింది. గ్రామస్తులతో ఎలాంటి సమాచారం లేకుండా కేవలం గ్రామానికి చెందిన కాపులతో 'దురాయి' విధించడంపై గ్రామస్తులందరూ వ్యతిరేకిస్తున్నారు.

ఐదేళ్లలో సంక్షేమ పథకాలతో..

కృష్ణాపురంలో 716 ఓట్లు ఉన్నాయి. కేవలం మత్స్య సంపదపై ఆధారపడిన ఆ కుటుంబాలు వేట లేని సమయంలో వ్యవసాయ కూలీ పనులతో జీవనాన్ని సాగిస్తున్నారు. ఎంతో వెనుకబాటుకు గురైన గ్రామస్తులు నాలుగు దశాబ్దాలుగా పొలాలు వారి సాగులో ఉన్నా పట్టాలు లేక, ప్రభుత్వ పథకాలు అందక నానా ఇబ్బందులు పడుతున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామంలో 33 మంది మత్స్యకారులకు 31.64 ఎకరాల భూమికి అసైన్మెంట్ పట్టాలు ఇప్పించి, ఆ భూములకు శాశ్వత హక్కులు కల్పించింది. 40 ఏళ్ల నుంచి కాళ్లరిగేలా తిరిగినా ఏ ప్రభుత్వం చేయని ఈ పనిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మత్స్యకారులకు చేసిపెట్టారు. నుడా నిధులు రూ.75 లక్షలు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య నిధులు రూ.10 లక్షలతోపాటు మరో రూ.85 లక్షలలో గ్రామంలో సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టారు. ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఎంపీ నిధుల నుంచి రూ.5 లక్షలతో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేశారు. కృష్ణాపురం మత్స్యకారులకు డీబీటీ ద్వారా రూ.5.98 కోట్లు, నాన్ డీబీటీ ద్వారా రూ.3.06 కోట్లు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించింది. గ్రామంలో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.35 లక్షలతో ప్రతి వీధికి పైపులైన్ వేసి ఇంటింటికీ మంచినీటి కుళాయి ఏర్పాటు చేసింది. దీనికి అదనంగా మరో రూ.5 లక్షల ఖర్చు చేశారు. జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.25.68 లక్షలతో పీడీ కండ్రిగలో బోరు, మోటారు వేసి సుమారు 4.5 కిలోమీటర్ల మేర నీటిని నడిపి కృష్ణాపురంలోని వాటర్ ట్యాంకుకి కలిపి మంచినీటికి ఇబ్బందికి లేకుండా చూసిన ఘనత వైఎస్సార్‌సీపీది.

ఎన్నికల కమిషన్ ఏం చెబుతోందంటే..

ఎన్నికల్లో ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎన్నికల కమిషన్ చెబుతోంది. ఓట్లను కొనడం రాజ్యాంగ విరుద్ధమంటోంది. అయితే ఎన్నికల కమిషన్ ఆంక్షలను ధిక్కరించి టీడీపీ ఏకంగా దురాయి పేరుతో గంపగుత్తగా ఓట్లు కొనేందుకు తెగబడడం చూస్తే ఎన్నికల కమిషన్ ఆదేశాలను బేఖాతారు చేయడమేనని స్థానికులు, రాజకీయ పక్షాలు పేర్కొంటున్నాయి. ఒకే పోలింగ్ బూత్‌లో ఏకపక్షంగా ఓట్లు పడితే మళ్లీ రీపోలింగ్ జరిపే అవకాశం ఉంది. దురాయి పేరుతో ఓటర్లపై ఆంక్షలు విధించినట్లు నిర్ధారణ అయితే అందుకు బాధ్యులైన గ్రామ పెద్దలతోపాటు, ఓట్లు వేయించుకున్న పార్టీ అభ్యర్థిపై ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. దురాయి విధించడంపై రాజకీయ పక్షాలు రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నాయి.

న్యూస్‌రీల్

కనులపండువగా రంగనాథుడి తెప్పోత్సవం

- ముగిసిన 'రంగడి' వార్షిక బ్రహ్మోత్సవాలు



తెప్పోత్సవంలో విహరిస్తున్న తల్పగిరి రంగనాథస్వామి

నెల్లూరు(బృందావనం): సింహపురి క్షేత్రపాలకుడు రంగనాథస్వామి శ్రీదేవీ భూదేవీ సమేతుడై రంగనాయకులపేట పవిత్ర పినాకినీ నదిలో సర్వాలంకారశోభితంగా కొలువై విహరించారు. స్వామివారి తెప్పోత్సవం ఆదివారం రాత్రి కనులపండువగా నిర్వహించారు. ఈ వేడుకను వీక్షించేందుకు తరలివచ్చిన అశేష భక్తజనంతో రంగనాథస్వామి ఆలయం పినాకినీనది తీరం కళకళలాడింది. గోవింద నామస్మరణతో నామస్మరణతో ఆ ప్రాంతం పులకించింది. తొలుత అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ఉభయ దేవేరులతో కలిసి పల్లకిపై విచ్చేసి పెన్నానదిలో ఏర్పాటు చేసిన తెప్పపై కొలువుదీరారు. అనంతరం తెప్పపై స్వామివారు విహరించారు. ఈ ఉత్సవంతో రంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. కార్యక్రమాలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు.

నేటి నుంచి పది మూల్యాంకనం

నెల్లూరు(టౌన్): పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి జవాబు పత్రాల మూల్యాంకనం సోమవారం నుంచి ప్రారంభం కానుంది. స్థానిక పాదలకూరురోడ్డులోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూల్యాంకనం జరగనుంది. ఇతర జిల్లాల నుంచి 1,80,393 జవాబు పత్రాలు జిల్లాకు వచ్చాయి. మూల్యాంకనం కోసం 169 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 1,055 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 375 మంది స్పెషల్ అసిస్టెంట్లను నియమించారు. ఇప్పటికే మూల్యాంకనానికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారులు పూర్తి చేశారు.

వలంటీర్ల సేవలను అడ్డుకోవడం టీడీపీ కుట్రే

- డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు



మాట్లాడుతున్న వీరి చలపతిరావు

కొడవలూరు: వలంటీర్ల సేవలను అడ్డుకోవడం వెనుక టీడీపీ కుట్ర ఉందని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. మండలంలోని నార్తు రాజుపాళెం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గ్రామంలోని వలంటీర్లతో కలిసి ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వలంటీర్ల వల్ల వైస్సార్‌సీపీకి ఏదో మేలు జరుగుతుందన్న ఉద్దేశంతోనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వలంటీర్‌లను పింఛన్ల పంపిణీకి దూరం చేశారన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఒకటో తేదీన పింఛన్ అందిస్తున్న వలంటీర్లపై కక్ష సాధించడం సంక్షేమాన్ని అడ్డుకోవడమేనన్నారు. వలంటీర్ వ్యవస్థను రద్దు చేసి జన్మభూమి కమిటీలను ప్రవేశపెడతామని చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ పలు పర్యాయాలు చెప్పారని గుర్తుచేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అదే జరుగుతుందన్నారు. జన్మభూమి కమిటీలు రంగప్రవేశం చేస్తే అర్హులైన వారిని సంక్షేమ పథకాలకు దూరం చేస్తారని తెలిపారు. సమావేశంలో సచివాలయాల మండల కన్వీనర్ కొండా శ్రీనివాసులురెడ్డి, నాయకుడు నెలవాయి మాణిక్యరావు, వలంటీర్లు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలు



ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి, ఎంపీ బీద, ఎమ్మెల్యే రామిరెడ్డి

- వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వి.విజయసాయిరెడ్డి

కావలి: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు కార్యకర్తలు పడిన కష్టాలు, చేసిన త్యాగాలను పార్టీ ఎప్పటికీ మర్చిపోదని, కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి అన్నారు. దగదర్తిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, స్థానిక సంస్థల ప్రతినిధులతో ఆదివారం ఆత్మీయ సమావేశం, ప్రచార కార్యక్రమం నిర్వహించారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఈ సమావేశానికి హాజరైన విజయసాయిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తల కష్టాలు, త్యాగాలతోనే పార్టీ అధికారంలోకి వచ్చి పేదలకు అండగా నిలిచిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. సంక్షేమ పథకాల అమలులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రివర్గ కూర్పు నుంచి ప్రతి నియామకంలోనూ సామాజిక న్యాయం పాటించినట్లు తెలిపారు. రాజకీయంగా, సామాజికంగా అసమానతలను తొలగించి అన్నివర్గాలకు మంచి చేయడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. అందులో భాగంగానే అద్భుతమైన సంక్షేమ పథకాలు అమలు చేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే నగదు జమయ్యే విధానాన్ని రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే ప్రతి పైసా నేరుగా లబ్ధిదారులకే అందేలా నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన వలంటీర్, సచివాలయ వ్యవస్థల ద్వారా ఉద్యోగాలు పెరగడంతోపాటు ఆర్థిక వ్యవస్థలు బలోపేతమయ్యాయని తెలిపారు. ఎన్నికల తరువాత దగదర్తి మండలానికి మహర్దశ పట్టనున్నట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. ఊపందుకుంటున్న పారిశ్రామిక ప్రగతితోపాటు దామవరం వద్ద విమానాశ్రయ నిర్మాణం, ఇండస్ట్రియల్ కారిడార్, పరిశ్రమల కోసం కొత్త రహదారులు, వ్యాపార సంస్థలు, హోటళ్ల నిర్మాణంతో పదేళ్లలో దగదర్తి రూపురేఖలే మారిపోతాయని తెలిపారు. దగదర్తి ఫొటోలు ఇప్పుడే తీసిపెట్టుకోండి, దశల వారీగా వచ్చే మార్పులు చూసి మీరే ఆశ్చర్యపోతారు అని అన్నారు.

ప్రతి గ్రామంలో మెజారిటీ రావాలి

రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వి.విజయసాయిరెడ్డికి కావలి నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి అత్యధిక మెజారిటీ తీసుకురావాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని తెలిపారు. వీరిద్దరిని గెలిపించుకుంటే కావలి నియోజకవర్గంలో ఊహించనంతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం ద్వారా కావలి ప్రాంతం మరింత అభివృద్ధి చెందనుందని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకునే సమయం వచ్చిందని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని, కావలి ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కందుకూరు నియోజకవర్గ పరిశీలకుడు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, నాయకులు పందిటి కామరాజు, మహేష్‌నాయుడు, వివేక్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, తిరుపతయ్య, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులను దగా చేసింది చంద్రబాబే

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు: గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు రుణమాఫీ పేరుతో రైతులను దగా చేశారని, తాను చేసిన మోసాన్ని రైతులు మరిచారనే ఉద్దేశంతో మళ్లీ కొత్త హామీలతో ఎన్నికలకు వస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని భోగసముద్రం, చెన్నారెడ్డిపల్లి, నావూరు, నావూరుపల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ చంద్రబాబు అధికార కాంక్షతో మళ్లీ పొత్తులతో ఎన్నికలకు వస్తున్నారని, ఆయన ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నా రానున్న ఎన్నికల్లో గెలిచేది వైఎస్సార్‌సీపీనే అని స్పష్టం చేశారు. నిమ్మగడ్డ రమేష్ ద్వారా చంద్రబాబు వలంటీర్లపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయించి అవ్వాతాతలకు పింఛన్లు లేకుండా చేశారన్నారు. వలంటీర్ల వ్యవస్థపై తొలి నుంచి చంద్రబాబు విషం కక్కుతున్నారని, వారిని సంఘ విద్రోహ శక్తులుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారని తెలిపారు. అయితే ప్రజలు తిరగబడడంతో తాను అధికారంలోకి వస్తే వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తానని చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

సోమిరెడ్డికి గ్రామాలకు దారులు తెలుసా..

టీడీపీ సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి నియోజకవర్గంలోని గ్రామాలకు దారులు తెలుసా అని మంత్రి కాకాణి ప్రశ్నించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రజలను ఓట్లు అడిగే అర్హత తనకే ఉందని, ఏం అభివృద్ధి చేశాడని చెప్పి సోమిరెడ్డి ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్‌సీపీకి మరోసారి ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, త్రోవగుంట ప్రసాద్‌నాయుడు, నోటి మాలకొండారెడ్డి, కోడూరు ఆనంద్‌రెడ్డి, వెల్మిరెడ్డి సుబ్బారెడ్డి, నోటి బాలకొండారెడ్డి, వెల్మిరెడ్డి నరసింహారెడ్డి, నీలం మాల్యాద్రి, బొడ్డు నరసింహులు, గాలం వెంగయ్య, సీహెచ్ రమేష్, పెంచలయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువు పొడిగింపు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): 2024–25 విద్యా సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువును ఏప్రిల్ 5వ తేదీ వరకు పొడిగించినట్లు ఆ పాఠశాలల జిల్లా కన్వీనర్ మురళీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గండిపాళెం, నెల్లూరు (బాలురు), ఆత్మకూరు, తుమ్మలపెంట (బాలికలు) గురుకుల పాఠశాలల్లో 5,6,7,8,9 తరగతులు, ఇంటర్, డిగ్రీలో ప్రవేశానికి ఆసక్తి కలిగిన విద్యార్థులు https://aprs.apcfss.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 25న ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

సంగం: మండలంలోని మక్తాపురానికి చెందిన బాలిక అదృశ్యంపై తల్లిదండ్రులు సంగం పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. వివరాలు..మక్తాపురంలోని పల్లిపాళేనికి చెందిన 15 ఏళ్ల బాలిక ఇటీవల పదో తరగతి పరీక్షలు రాసింది. శనివారం రాత్రి భోజనం చేసి తల్లిదండ్రులతో పాటు ఇంట్లో నిద్రించింది. ఆదివారం ఉదయం తల్లిదండ్రులు లేచి చూడగా బాలిక కనిపించలేదు. గ్రామంతో పాటు బంధువుల వద్ద విచారించిన ఆచూకీ తెలియలేదు. దీంతో సంగం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై నాగార్జునరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంట్లో చోరీపై ఫిర్యాదు

మనుబోలు: పట్టపగలే తమ ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారని మనుబోలులోని బీసీ కాలనీకి చెందిన ఆశం సుమన్, అనూష దంపతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఉదయం తాము ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు ఇంటికి తాళం వేసి వెళ్లామని, మధ్యాహ్నం వచ్చి చూడగా బయట గ్రిల్స్‌తో పాటు ఇంటి మెయిన్ డోర్ తాళాలు పగులగొట్టి ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. బీరువాలోని రూ.లక్ష నగదు, విలువైన డాక్యుమెంట్లు, 16 గ్రాముల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి చుట్టుపక్కల వారిని విచారించారు. కొంత కాలంగా తండ్రి సురేష్‌తో సుమన్‌కు గొడవలున్నాయి. అందులో భాగంగానే తండ్రి ఇంటికి తాళం వేయడంతో అతన్ని బదనాం చేసేందుకు కుమారుడు తాళాలు పగులగొట్టి ఇంట్లోని వస్తువులను చిందరవందరగా పడేసి చోరీ పేరుతో డ్రామా ఆడుతున్నట్లు విచారణలో ప్రాథమికంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

పన్నుల వసూళ్లలో ప్రథమ స్థానంలో ఆత్మకూరు

ఆత్మకూరు: 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 80 శాతం మేర పన్నులు వసూలు చేసి ఆత్మకూరు మున్సిపాలిటీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందని కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు. ఆత్మకూరు మున్సిపాలిటీకి సంబంధించి పన్నుల వసూళ్ల డిమాండ్ రూ.2.61 కోట్లు కాగా, ఆదివారం రాత్రి 9 గంటల వరకు రూ.2.22 కోట్లు వసూలు చేసి రికార్డ్ సాధించినట్లు ఆయన వివరించారు. ఆర్‌ఐ షేక్ ఖాసీం ఆధ్వర్యంలో బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది సమష్టిగా వసూళ్లు చేపట్టడంతోనే ఈ రికార్డు సాధ్యమైందని వారిని అభినందించారు.


స్కే పోటీల్లో ఉత్తమ ప్రతిభ



జిల్లా క్రీడాకారిణులతో నిర్వాహకులు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన ఖేలో ఇండియా ఉమెన్స్ లీగ్ స్కే మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు వివిధ విభాగాల్లో ప్రతిభ చాపారు. దీంతో జాతీయ పోటీలకు అర్హత సాధించారు. వీరిని స్కే మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఇబ్రహీం, జిల్లా కార్యదర్శి ఆదినారాయణ అభినందించారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు



బ్రాయిలర్ (లైవ్) : 138
లేయర్ (లైవ్) : 73
బ్రాయిలర్ చికెన్ : 244
బ్రాయిలర్ స్కిన్‌లెస్ : 272
లేయర్ చికెన్ : 125

పొదలకూరు నిమ్మధరలు (కిలో)



పెద్దవి : రూ.75
సన్నవి : రూ.65
పండ్లు : రూ.25

టీడీపీ అభ్యర్థులందరూ అరువు తెచ్చుకున్న వారే



నెల్లూరులో ప్రచారం చేస్తున్న నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్

- వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): టీడీపీ అభ్యర్థులందరూ అరువు తెచ్చుకున్న వారేనని వైఎస్సార్‌సీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి విమర్శించారు. నగరంలోని 13వ డివిజన్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్‌అహ్మద్, స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జునతో కలిసి ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ నెల్లూరుకు చుట్టం చూపుగా వస్తారన్నారు. విద్యను వ్యాపారంగా కొనసాగిస్తున్న నారాయణకు పోటీగా ప్రజల్లో ఎప్పుడూ అందుబాటులో ఉండే సాధారణ వ్యక్తి ఖలీల్‌అహ్మద్‌ను వైఎస్సార్‌సీపీ నిలబెట్టిందన్నారు. మీ కష్టాల్లో మీకు తోడుగా ఉండి నెల్లూరు అభివృద్ధికి అహర్నిశలు పాటు పడతారని తెలిపారు. నెల్లూరు ఎంపీ స్థానంతో పాటు నెల్లూరురూరల్, ఆత్మకూరు, కోవూరు, అసెంబ్లీ స్థానాల్లో టీడీపీ తరుపున పోటీ చేసే వ్యక్తులు వైఎస్సార్‌సీపీ నుంచి అరువు తెచ్చుకున్న వారేనన్నారు. ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఎన్‌ఆర్‌ఐ అని, అతను దేశంలోనే ఉండడని తెలిపారు. కావలి టీడీపీ అభ్యర్థి పొలిటికల్ జోకర్ అని ఎద్దేవా చేశారు. కందుకూరు టీడీపీ అభ్యర్థికి కేవలం డబ్బు ప్రాధాన్యతగానే టికెట్ ఇచ్చారన్నారు. వైఎస్సార్‌సీపీ నుంచి పోటీ చేస్తున్న ప్రతిఒక్కరూ పార్టీ జెండాను మోసినవారేనన్నారు.

వలంటీర్లపై కక్ష సాధింపు

వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దే అవ్వాతాతలకు పింఛన్లు అందిస్తున్న క్రమంలో ఓర్వలేనితనంతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వలంటీర్లను చంద్రబాబునాయుడు దూరం చేశారని మండిపడ్డారు. వృద్ధులు, అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడే పేద, బడుగు, బలహీనవర్గాలకు ఈ పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. రెండు నెలల పాటు గ్రామ,వార్డు సచివాలయాల వద్దకు వెళ్లి పింఛన్ తెచ్చుకునేందుకు లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే 13వ డివిజన్‌లో అభివృద్ధి జరిగిందన్నారు. గత ఐదేళ్లలో విద్యుత్ సబ్‌స్టేషన్, పార్కులు, ప్రాథమిక పాఠశాలలు, అర్బన్ హెల్త్‌సెంటర్, శ్మశానవాటిక, రజకులకు ధోబీ ఘాట్‌లు నిర్మించామని వివరించారు. 1200 కుటుంబాలకుపైగా తాగునీటి కనెక్షన్లు అందించామన్నారు. 70 శాతం సీసీరోడ్లు వైఎస్సార్‌సీపీ హయాంలోనే నిర్మించడం జరిగిందన్నారు. ప్రమాదాలకు దారితీస్తున్న హైవే వద్ద అండర్ పాస్ నిర్మాణాన్ని ఆరు నెలల్లో చేపడతామన్నారు. డ్రెయినేజీ నిర్మాణాన్ని పూర్తిచేసి దోమల నివారణకు చర్యలు చేపడతామన్నారు. యువత కోసం జాబ్‌మేళాలు నిర్వహిస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేందుకు తనను ఎంపీగా, ఖలీల్‌అహ్మద్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ అతి సామాన్యుడినైన తనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారని, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వలంటీర్లపై టీడీపీది కక్షపూరిత ధోరణి



ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఆదాల ప్రభాకర్‌రెడ్డి

- ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు సిటీ: ప్రతినెలా వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే పింఛన్లు అందజేసే వలంటీర్లపై టీడీపీ కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తోందని వైఎస్సార్‌సీపీ నెల్లూరు రూరల్ అభ్యర్థి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్, సర్వేపల్లి కాలువకట్ట ప్రాంతంలో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ వలంటీర్ వ్యవస్థపై టీడీపీ ఈసీకు ఫిర్యాదు చేసి పింఛన్‌దారులను ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. రానున్న ఎన్నికలో టీడీపీ దురాగతాలకు ప్రజలు చరమగీతం పాడుతారన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ కార్పొరేటర్ అశోక్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరీ, దారా వంశీ, మారంరెడ్డి కుమార్‌రెడ్డి రామకృష్ణారెడ్డి, ఎద్దల వెంకటేశ్వర్లురెడ్డి, పుట్టా విజయ్‌కుమార్‌రెడ్డి, పఠాన్‌బాబు, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కొట్టుకుపోవడం ఖాయం



మాట్లాడుతున్న రవిచంద్రారెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): నిమ్మగడ్డ ద్వారా వలంటీర్ వ్యవస్థపై ఈసీకు ఫిర్యాదు చేసి పింఛన్ల పంపిణీని టీడీపీ అడ్డుకోవడంపై లబ్ధిదారులు కసిగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయమని వైఎస్సార్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి కనుమూరి రవిచంద్రారెడ్డి అన్నారు. నగరంలోని జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసేవే సంకల్పంగా వలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. కుల,మత, పార్టీలకు అతీతంగా సేవలు అందిస్తున్న వలంటీర్లపై టీడీపీ, జనసేన, ఎల్లో మీడియా కక్ష గట్టాయన్నారు. వలంటీర్ వ్యవస్థను దెబ్బకొట్టాలని టీడీపీ తన అనుచరవర్గం నిమ్మగడ్డ రమేష్‌తో వలంటీర్ సేవలు ఆపించాలని కోర్టుకు వెళ్లారన్నారు. దీంతో పింఛన్ లబ్ధిదారులకు 1వ తేదీనే పింఛన్ అందించడం సాధ్యపడడం లేదన్నారు. వారి శాపనార్థాల తో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. జీరో క్రెడిబులిటీ కలిగిన చంద్రబాబు వైఎస్సార్‌సీపీని తిట్టడమే పనిగా పెట్టుకుని మాట్లాడుతున్నారన్నారు. మంచి ప నులు చేసే జగన్‌ను సైకో అంటున్న చంద్రబాబు ఒక సైతాన్ అని, మళ్లీ సైకిల్ ఎక్కి గాజు గ్లాసుతో ప్రజల రక్తం తాగాలని చూస్తున్నారన్నారు. నగరంలో ఖలీల్‌అహ్మద్‌కు టికెట్ ఇస్తే కొందరికి మింగుడు పడడం లేదన్నారు. అతి సామాన్యులను ఎమ్మెల్యేలు, ఎంపీలుగా చేయాలని తమ నాయకుడు చూస్తున్నాడని, బాబు ధనవంతులను పెట్టుకుని పోటీ చేయాలని చూస్తున్నారన్నారు. నెల్లూరు సిటీ నుంచి వేల కోట్లకు పడగలు ఎత్తిన నారాయణ ఒకవైపు, సామాన్యుడైన ఖలీల్ మరో వైపు పోటీ పడుతు న్నారన్నారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయి రెడ్డి బరిలో ఉండడం ఖలీల్‌కు ఎంతో బలమని, నారాయణ ఓడిపోవడం ఖాయమన్నారు. నెల్లూరులోని నల్లబాలు వెటకారం ఎక్కువైందని, తమ నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డిపై ఏమైనా ఆధారాలు ఉంటే దర్యాప్తు సంస్థలకు ఇచ్చి కోర్టుకు వెళ్లాలని హితవుపలికారు. విజయసాయిరెడ్డిని ప్రశ్నించే స్థాయి నల్లబాలుకు లేదన్నారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా

- ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఆత్మకూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

ఆత్మకూరు: ప్రజాసంక్షేమమే వైఎస్సార్‌సీపీ అజెండా అని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 3, 4, 5 వార్డుల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అందిన సంక్షేమ లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. కుల,మత, రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. 5వ వార్డు పరిధిలోని ప్రజలకు రూ.5.40 కోట్ల మేర సంక్షేమ లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సచివాలయం నిధులు రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే మిగిలిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యేగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జెడ్పీ మాజీ చైర్మన్ బీ రాఘవేంద్రరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, వైస్‌చైర్మన్లు కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ ఆదిశేషయ్య, ప్రణీత్‌చౌదరి, కౌన్సిలర్లు షేక్ మహబూబ్‌బాషా, గంధళ్ల వేణు, ఎం రాజశేఖర్, పార్టీ నాయకులు షేక్ రిజ్వాన్, రహీం, కలాం, జమీర్, ముతీవర్, తదితరులు పాల్గొన్నారు.

అనధికార మద్యం విక్రేత అరెస్ట్

నెల్లూరు(క్రైమ్): అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని బాలాజీనగర్ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. వివరాలు.. నగరంలోని శెట్టిగుంటరోడ్డు ప్రాంతానికి చెందిన రమణయ్య గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్ వీరానాయక్ తన సిబ్బందితో కలిసి స్టేషన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్, ఎస్వీజీఎస్ కళాశాల పరిసర ప్రాంతాల్లో ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎస్వీజీఎస్ కళాశాల సమీపంలో రమణయ్య బ్యాగుతో అనుమానాస్పదంగా ఉండగా ఇన్‌స్పెక్టర్ అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. బ్యాగులో 15 క్వార్టర్ల మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- వైఎస్సార్‌సీపీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

వరికుంటపాడు: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా గడప గడపకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న వైఎస్సార్‌సీపీ సంక్షేమ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఆశీర్వదించాలని ఆ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కనియంపాడు, రామదేవులపాడు గ్రామాల్లో విజయ సంకల్పయాత్రను ఆదివారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏదోక పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. 2014 ఎన్నికల్లో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు దోచుకోవడం–దాచుకోవడం తప్ప ప్రజలకు సాయం అందించింది ఏమీ లేదన్నారు. మళ్లీ అధికారంపై దాహంతో చంద్రబాబు జనసేన, బీజేపీతో పొత్తుపెట్టుకుని మాయమాటలు చెబుతూ మరోసారి ప్రజల ముందుకొస్తున్నారని, మోసపోకుండా తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ఉదయగిరి ఎమ్మెల్యేగా తనను, నెల్లూరు ఎంపీగా వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ ఆలీఅహ్మద్, సర్పంచ్ దిలీప్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ బీ వెంకటేశ్వర్లు, మండల కోఆప్షన్ సభ్యుడు జిలానీబాషా, నాయకులు ఎం తిరుపతి నాయుడు, మల్లికార్జున, ఎం శ్రీనివాసులు, జీ శ్రీనివాసులరెడ్డి, డీ చెన్నారాయుడు, ఆర్ బంగారుబాబు, జీ భాస్కరరెడ్డి, కోటయ్య, పోలయ్య, మధుసూదన్‌రావు, చెన్నకేశవులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెళ్లికి వెళ్లి వచ్చేలోగా..

- 20 సవర్ల బంగారం.. రూ.80 వేల నగదు చోరీ



అల్లూరు: దొంగలు పగులగొట్టిన బీరువా

అల్లూరు: కుమార్తె పెళ్లికి వెళ్లి ఇంటికి వచ్చేలోగా దొంగలు ఇల్లు గుల్ల చేశారు. ఇంట్లోని 20 సవర్ల బంగారం, రూ.80వేల నగదును అపహరించుకెళ్లారు. ఈ ఘటన స్థానిక బీసీకాలనీలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు... బీసీ కాలనీకి చెందిన ఆళ్వారు వెంకటపెంచలకుమార్ మూడ్రోజుల క్రితం తన కుమార్తె పెళ్లి నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి రాజమండ్రికి వెళ్లాడు. ఆదివారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చి చూడగా తలుపులు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. బీరువాలోని 20 సవర్ల బంగారం, రూ.80 వేల నగదు కనిపించలేదు. కుమార్తెకు కానుకగా ఇచ్చేందుకు తెచ్చి ఉంచిన బంగారం, నగదును దొంగలు దోచుకుపోవడంతో బాధితులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించారు.

విశ్రాంత ఉద్యోగి ఇంట్లో..

నెల్లూరు(క్రైమ్): ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడిన ఘటన ఏసీనగర్, శ్రీనగర్‌లో ఆదివారం వేకువన చోటుచేసుకుంది. పోలీసులు, సేకరించిన సమాచారం మేరకు...శ్రీనగర్‌లో విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి అమరనాథ్ కుటుంబం నివాసం ఉంటోంది. శనివారం మధ్యాహ్నం ఆయన తన కుటుంబంతో కలిసి గొలగమూడికి వెళ్లారు. ఆదివారం వేకువజామున గుర్తుతెలియని దుండగులు ఇంటి తలుపు తాళాలు పగులగొట్టి బీరువాలోని సుమారు 25 సవర్లకు పైగా బంగారు ఆభరణాలు, కేజీల్లో వెండి ఆభరణాలు అపహరించుకెళ్లారు. ఆదివారం ఉదయం ఇంటిని శుభ్రం చేసేందుకు పనిమనిషి ఇంటికి వచ్చి చూడగా తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో జరిగిన విషయాన్ని యజమానికి సమాచారం అందించింది. ఈ మేరకు ఆయన బాలాజీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.